క్లుప్తంగా

'సమగ్రశిక్షా' ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి



డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్రశిక్షా ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, బేసిక్ పే అమలు చేయాలని మండల ఉద్యోగులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ వద్ద సోమవారం మృతిచెందిన ఉద్యోగులకు వారు నివాళులు అర్పించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఉద్యోగులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత లేక, పని ఒత్తిడితో పదేళ్లలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 మంది సమగ్ర శిక్షా ఉద్యోగులు మరణించినట్లు తెలిపారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని లేదంటే దశలవారీగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సీఆర్పీలు అంబదాస్‌రావు, జ్ఞానేశ్వర్, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

సిరికొండలో 'తిరంగా' ర్యాలీ



సిరికొండ: మండల కేంద్రంలో సోమవారం బీజేపీ నాయకులు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా జాతీయ పతాకాలతో ర్యాలీ నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నక్క రాజేశ్వర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని నరేంద్రమోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. నాయకులు సతీష్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రంజిత్ రెడ్డి, గంగారెడ్డి, శ్రావణ్‌రెడ్డి, గోపి, మారుతి, బాబురావు, కిరణ్, నవీన్ పాల్గొన్నారు.

జీవనభృతి రూ.4016 ఇవ్వాలి



సిరికొండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు జీవన భృతి నెలకు రూ.4016 చెల్లించాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకులు రామకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ రవీందర్ రావుకు వినతి పత్రం అందజేశారు. రమేష్, పుష్ప, మానస, జమున, రాజేశ్వర్, దామోద ర్, బాబన్న,రమేష్,అనీస్,లింబాద్రి పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



ధర్పల్లి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా మలేరియా అధికారి తుకారం రాథోడ్ సూచించారు. మండలంలోని గోవిందుపల్లిలో సోమవారం ఆయన పర్యటించారు. అలాగే వైద్య శిబిరాన్ని సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విష జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హెల్త్ సూపర్‌వైజర్ భూలక్ష్మి, సిబ్బంది స్వామి, గంగామణి భారతి, లావణ్య, ఆశ ఉన్నారు.

'నైట్ విజిల్'ను జయప్రదం చేయండి

నిజామాబాద్ రూరల్: వరంగల్‌లో ఈనెల 14న నిర్వహించనున్న 'నైట్ విజిల్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు పిలుపునిచ్చారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో సోమవారం ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఖిలా వరంగల్ తూర్పు కోటలో అన్ని రంగాల కార్మికుల ఆధ్వర్యంలో నైట్ విజిల్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో కార్మికులు హాజరుకావాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, ఐఎన్టీయూసీ తదితర కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థుల కొవ్వొత్తుల ర్యాలీ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యులపై జరుగుతున్న దాడులను, అఘాయిత్యాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. పశ్చిమబెంగాల్‌లో వైద్య విద్యార్థిపై జరిగిన అఘాయిత్యం, హత్య, వైద్యవిద్య చరిత్రలో మాయని మచ్చల మిగిలిందన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- ప్రజలకు జవాబుదారీగా ఉండాలి
- పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎవరి ఒత్తిడికి తలొగ్గకుండా నిర్భయంగా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తెలిపారు. మండలకేంద్రంలోని మానవతసదన్ లో సోమవారం రూరల్ నియోజకవర్గంలోని ఏడు మండలాల జీపీ కార్యదర్శులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు పనివేళల్లో తప్పనిసరిగా గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఇంటి పన్నులు వంద శాతం వసూలు చేయాలని, అనుమతి లేకుండా ఇంటి నిర్మాణం చేపట్టే వారిపై చర్యలకు వెనుకాడవద్దన్నారు. పైరవీలకు తావులేకుండా నిబంధనల ప్రకారం విధులు నిర్వహించే వారి విషయంలో తాను కల్పించుకోనని స్పష్టం చేశారు. కొందరు కార్యదర్శులు ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులతో అంటకాగుతున్నారని, సమయపాలన పాటించడం లేదని తనకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. అలాంటివారు తమ ఉద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోవచ్చని, లేదంటే తామే వారిని ఇంటికి పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు. డీపీవో తరుణ్‌కుమార్, డీఎల్పీవోలు శ్రీనివాస్ (నిజామాబాద్), శివకుమార్ (ఆర్మూర్), తహసీల్దార్ ప్రభాకర్, డిచ్‌పల్లి, ధర్పల్లి, సిరికొండ, జక్రాన్‌పల్లి, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ అసిస్టెంట్ హోదా కల్పించాలి..

జిల్లాలోని ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ లేదా తత్సమాన హోదా కల్పించి కనీస వేతన పే–స్కేలు అమలు చేయాలని మండల కంప్యూటర్ ఆపరేటర్లు కోరారు. ఈ మేరకు సోమవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గడ్కోల్ వీడీసీ సభ్యులు

సమస్యలపై వినతి..

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామ నాయకులు సోమవారం ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సమస్యలను వారు ఎమ్మెల్యేకు వివరించారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వీడీసీ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. మొత్తం 510 మందికి రూ.కోటీ 72లక్షల విలువైన చెక్కులు అందజేశారు. భూపతిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యం, వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యతనిస్తుందని తెలిపారు. నాయకులు బాడ్సి శేఖర్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, కాలూరు భోజన్న, అమృతాపూర్ గంగాధర్, గంగాప్రసాద్, రాజన్న, మోహన్ నాయక్, చిన్న సాయిరెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న భూపతిరెడ్డి

బీరప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు..

మోపాల్‌లోని బీరప్ప ఆలయంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. కుర్మ సంఘం ఆధ్వర్యంలో భూపతిరెడ్డికి గొంగడి, గొర్రెను బహూకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుర్మ కులస్తులు స్వశక్తితో ఎదుగుతారని, కష్టాన్ని నమ్ముకునే వారని పేర్కొన్నారు. గొల్ల, కుర్మల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారు అన్ని రంగాల్లో రాణించాలని, అందుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుని దాచుకుందని విమర్శించారు.

మిగిలిన పీహెచ్‌డీ సీట్లను భర్తీ చేయాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ వివిధ విభాగాల్లో మిగిలి ఉన్న పీహెచ్‌డీ సీట్లను వెంటనే భర్తీ చేయాలని తెయూ ఏబీవీపీ అధ్యక్షుడు సాయికుమార్ డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం తెయూ రిజిస్ట్రార్ యాదగిరిని కలిసి వినతిపత్రం అందజేశారు. సాయికుమార్ మాట్లాడుతూ.. సెట్, నెట్ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పీహెచ్‌డీ ప్రవేశాల్లో అవకాశం కల్పించాలని విన్నవించారు. వెంటనే పీహెచ్‌డీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. నాయకులు అమృత్‌చారి, అక్షయ్, లెనిన్, మధు, సందీప్ పాల్గొన్నారు



వినతిపత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఉత్తమ విద్య

నిజామాబాద్‌అర్బన్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా ఉత్తమ విద్య అందిస్తున్నట్లు గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి, సెంటర్ కో–ఆర్డినేటర్ రంజిత అన్నారు. నగరలోని కళాశాలలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. యూజీ కోర్సులలో ప్రవేశానికి ప్రస్తుతం అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందన్నారు. రెగ్యులర్ విద్యతో సమానంగా ఉద్యోగ ప్రవేశాలకు ఈ విద్య అందుబాటులో ఉందన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న అధికారులు

సంక్షిప్తం

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



జక్రాన్‌పల్లి: మండలంలోని తొర్లికొండ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తులను ఎంఈవో శ్రీనివాస్ పంపిణీ చేశారు. దాత పాఠశాల పూర్వ విద్యార్థి సంజీవ్‌గౌడ్ సహకారంతో క్రీడా దుస్తులు, సాఫ్ట్‌బాల్ మెటీరియల్‌ను అందజేశారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్‌ల అందజేత

నిజామాబాద్ రూరల్: రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో పలువురు ఫోన్లు పోగొట్టుకోగా, పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం పోలీసు సిబ్బంది సుమారు 8ఫోన్లను కనిపెట్టి బాధితులకు అందజేశారు. రూరల్ సౌత్ సీఐ సురేష్, ఎస్‌హెచ్‌వో మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లును వ్యతిరేకించాలి



నిజామాబాద్‌నాగారం: ఎస్సీ వర్గీకరణ బిల్లును వ్యతిరేకించాల్సిందిగా పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని మాలమహానాడు నాయకులు కోరారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్‌కుమార్ సోమవారం మల్లు రవికి వినతిపత్రం అందజేశారు. నాయకులు సక్కి చంద్రశేఖర్, బంగారు సాయిలు, పసుల రామూర్తి, బబిత, సుజాత ఉన్నారు.

ఉత్తమ విద్యార్థులకు సన్మానం



నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకున్న పలువురు విద్యార్థులు పీజీ కోసం ప్రవేశ పరీక్ష రాసి, ఉత్తమ మార్కులు సాధించారు. సోమవారం ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డి సన్మానించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

ఘనంగా గ్రంథపాలకుల దినోత్సవం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని చంద్రశేఖర్ కాలనీ గ్రంథాలయంలో సోమవారం గ్రంథ పాలకుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా లైబ్రరీ అధికారులు డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. గ్రంథాలయ అధికారులు, పాఠకులు పాల్గొన్నారు

వైద్య శిబిరం



మోపాల్: మండలంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే వైద్యురాలు మాధవి బృందం ఆధ్వర్యంలో విద్యార్థినులకు పలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ విజయలత, హెల్త్ సూపర్‌వైజర్ స్వప్న, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలి



ఖలీల్‌వాడి: ప్రభుత్వం నాయీబ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా కోరారు. ఈమేరకు వారు సోమవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని కలిసి, సమస్యలను విన్నవించారు. సమస్యల పరిష్కారానికి ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు జొన్నల నరసింహులు, సాయిలు, కడారి మోహన్, కొత్వాల్ సాయిబాబా, సురేందర్, దేశాయ్ గంగాధర్ ఉన్నారు.

సమాచారం..

నేడు రైతు అవగాహన సదస్సు

డిచ్‌పల్లి: మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో మంగళవారం మొక్కజొన్న, అపరాల్లో పాటించాల్సిన నిర్వహణ పద్ధతులు, పెస్టిసైడ్ రెసిడ్యూ మేనేజ్‌మెంట్ అనే అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏవో రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ నుంచి వ్యవసాయ శాస్త్రవేత్తలు దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. మండలంలోని రైతులు సకాలంలో సదస్సుకు హాజరు కావాలని కోరారు.

పడకల్‌లో విద్యుత్ ఫిర్యాదుల పరిష్కార ఫోరం

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ సబ్‌స్టేషన్‌లో మంగళవారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార ఫోరం కార్యక్రమం నిర్వహించనున్నట్లు రూరల్ విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సారంగపూర్, బర్ధిపూర్, మోపాల్, జక్రాన్‌పల్లి, పడకల్ సెక్షన్ పరిధిలోని వినియోగదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేడు ఉదయం పదిన్నర గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు.

నాణ్యమైన భోజనం వడ్డించాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ముదక్‌పల్లి పీహెచ్‌సీ వైద్యుడు సంతోష్‌కుమార్ సూచించారు. మండలంలోని కంజర్ శివారులోగల మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. అనంతరం వైద్యశిబిరం నిర్వహించారు. అంతకుముందు మోపాల్‌లో వైద్యసిబ్బంది పర్యటించి ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ రవీందర్, ఏఎస్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

మంచిప్పలో అందుబాటులో ఫ్రీజర్

మోపాల్: మండలంలోని మంచిప్పలో సోమవారం గ్రామస్తుల సహకారంతో బాడీ ఫ్రీజర్‌ను కొనుగోలు చేశారు. ఫ్రీజర్ కొనుగోలుకు సహకరించిన ప్రతిఒక్కరూ వీడీసీ తరపున ధన్యవాదాలు తెలియజేశారు. వీడీసీ అధ్యక్షుడు గోపూరు నరేష్‌రెడ్డి, దేవిదాస్, సాయిరెడ్డి, తూర్పు రాజేష్, సాయిరాం, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో ఉపాధి అవకాశాలు



నిజామాబాద్‌అర్బన్: ప్రస్తుతం వైద్యరంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని డాక్టర్ శ్రీశైలం పేర్కొన్నారు. నగరంలోని ఎస్ఎస్ఆర్ జూనియర్, ఒకేషనల్ కళాశాలల్లో సోమవారం ఇన్నోవేషన్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషనల్ యాక్టివిటీ అనే అంశంపై ఎంఎల్టీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఉద్యోగాల కల్పనకు తమవంతు సహకారం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులకు స్టడీమెటీరియల్స్ పంపిణీ చేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ స్వాతి, ఎస్ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత మారయ్య గౌడ్, ప్రిన్సిపల్ రవీందర్ గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.



నాగారంలో ఇళ్ల మధ్య నిలిచిన మురికినీరు

సమస్యలు పరిష్కరించండి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పర్యావరణవేత్త సుదీర్‌సింగ్ అధికారులను కోరారు. ఈమేరకు సోమవారం పలు సమస్యల చిత్రాలను 'సాక్షి'కి అందించారు. ఎల్లమ్మగుట్ట ప్రాంతంలో మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కావడంతో నీరు రోడ్డుపై పారుతుంది. అలాగే నాగారం ప్రాంతంలో సరైన డ్రెయినేజీ వ్యవస్థ లేక మురికినీరు ఇళ్ల మధ్య నిలుస్తోంది. దీంతో కాలనీలో దోమల బెడద తీవ్రంగా ఉంది. మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి పైప్‌లైన్ లీకేజీలను నివారించి, డ్రెయినేజీలను నిర్మించాలని ఆయన కోరారు.



ఎల్లమ్మగుట్టప్రాంతంలో రోడ్డుపై పారుతున్న నీరు

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఖలీల్‌వాడి: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మూడో టౌన్ ఎస్సై నర్సయ్య తెలిపారు. నగరంలోని వాగ్దేవి జూనియర్, డిగ్రీ కళాశాలలో సోమవారం మత్తు పదార్థాలపై విద్యార్థులకు నాటిక, పాటలతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ.. మహిళల భద్రత కోసం రక్షణగా నిజామాబాద్ షీ టీమ్ రక్షణ కల్పిస్తుందన్నారు. నిజామాబాద్ షీటీమ్ 8712659795 లేదా డయల్ 100కి ఫోన్ చేయలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్యలపై టోల్ ఫ్రీ నెంబర్ 1930ను సంప్రదించాలన్నారు. అలాగే పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పోలీసులు

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.సంఘ జెండాను నాయకులు ఎగురవేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి రఘురాం మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ విద్యారంగ సమస్యలపై అలుపెరుగని ఉద్యమాలు నిర్వహిస్తోందన్నారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యల ను పరిష్కరించాలన్నారు. నాయకులు కుశాల్, శివా జీ, సుమన్, టోకు, సాయి, విఠల్, ప్రేమ్, రమేష్, సంతోష్,ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు సోమవారం ప్రిన్సిపల్ రామ్మోహన్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్, నాగేష్, సలీం, నసీర్, నాయకులు అనిల్, మంగ, గోపాల్, చందన, వివేక్, లిఖిత, షన్ను, వర్మ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

శివాలయాల్లో ప్రత్యేక పూజలు



నిజామాబాద్‌రూరల్: నగరంలోని శివాలయాల్లో సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నీలకంఠేశ్వరాలయం, శంభూలింగేశ్వరాలయం, భక్త మార్కండేయ ఆలయం, నగరేశ్వరాలయంలో ఉదయం నుంచి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	72,700	వెండి (కిలో)	85,500
22 క్యారెట్స్	67,062		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	45	60
బీరకాయ	35	50	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	30	50
బీర్నీసుకాయ	60	90	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	60	గోబిపువ్వు	35	50
వంకాయ	30	50	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	25	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	60	90	చిక్కుడుకాయ	35	50
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు) - 10.50, 4.35, 7.40, 10.40 తుఫాన్(తెలుగు)- 1.50
స్క్రీన్-2	మురారి (తెలుగు) - 10.15 భవనమ్ (తెలుగు) - 1.35 కల్కి-2898 2డీ (తెలుగు) - 4.20 తుఫాన్ (తెలుగు) - 7.40 రాయన్ (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మురారి-12.15, 3.40, 7.10, 10.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	డెడ్‌పూల్-3డీ(తెలుగు)-10.00,7.30 శివంభజే(తెలుగు)-1.00 కల్కి-2898 2డీ(తెలుగు)-3.45 మురారి(తెలుగు)-10.45
స్క్రీన్-2	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)- 1.00, 7.25,10.40 రాయన్(తెలుగు)- 4.15
స్క్రీన్-3	కేసు నెం.15(తెలుగు)- 11.30 పాగల్ వీఎస్ కాదల్(తెలుగు)-1.55 సింబ(తెలుగు)- 4.25 భవనమ్(తెలుగు)-7.10,10.10
స్క్రీన్-4	కమిటీ కుర్రోళ్ళు(తెలుగు)=11.40 సంఘర్షణ(తెలుగు)-2.55 ల్యాండ్ మాఫియా(తెలుగు)-5.20 తుఫాన్(తెలుగు)- 10.40
దేవి	కమిటీ కుర్రోళ్ళు (తెలుగు)- 11.15 2.15 -రాయన్ (తెలుగు)-6.15 9.15
నటరాజ్	భవనమ్- 11.00,2.00, 9.00 మురారి(తెలుగు)-6.00
విజయ్	మురారి(తెలుగు)-9.15 కల్కి-2898 2డీ -2.00,6.00,9.00